

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 04, ఆగస్టు 2025 పేజీలు - 8


# కౌలు రైతుల కన్నీటి సేద్యం

## ప్రభుత్వం నుంచి అందని సాయం

### రుణ అర్హత కార్డుల విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

*నల్గొండ జిల్లా బ్యూరో*



కౌలు రైతులు కన్నీటి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించకపోయినా... బ్యాంకులు రుణం ఇవ్వకపోయినా బతుకుతెరువు కోసం కష్టాల సేద్యం చేస్తున్నారు. భూమిని నమ్ముకొని కష్టపడి పనిచేసే కవులు రైతులకు ఎక్కడ సహాయం అందడం లేదు. పండినా పండకపోయినా వారు కవులు మాత్రం కడుతూ వస్తున్నారు. కౌలు రైతుల గుర్తింపు విధానాన్ని తీసుకు రావాలని పలువురు రైతులు కోరుతున్నారు. భూమి పత్రాలపై ఆధారప డకుండా పంట ఆధారిత రుణాలని ఇవ్వాలని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఎదురయ్యే పంట నష్టాలను ఎదుర్కొనేందుకు పంటల బీమా, మద్దతు ధరలు కల్పించాలని అంటున్నారు. భూ యజ మానులకు ఇబ్బందులు కలగకుండా కౌలు రైతులకు రుణ అర్హత కార్డుల విధానాన్ని పునరుద్ధరించాలని కవులు రైతులు కోరుతున్నారు. కౌలు రైతుల విషయంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత ఉదారంగా వ్యవహరించింది. కౌలు రైతులతో పాటు వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టే వారికి గరిష్ఠంగా రెండు లక్షల రూపాయల రుణం ఇవ్వాలని జారీ చేసిన ఉత్తర్వులు అమలుకు నోచుకోలేదు. రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు. ఏ ఆధారం లేకుండా కౌలు రైతులకు రుణం ఇవ్వడానికి బ్యాంకర్లు ససేమిరా అంటున్నారు. రైతు భరోసా కింద కౌలు రైతులను గుర్తిస్తామని శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. 18 నెలలు గడిచిన ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన



లేదు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, అకాల వర్షాలతో పాటు ప్రభుత్వం తోడ్పాటు లేకపోవడంతో కౌలు రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. గతంలో కౌలు రైతులను ఆదుకునేందుకు రుణ అర్హత కార్డులు (ఎల్ ఈసీ) జారీ చేశారు. వీటి ద్వారా వారు బ్యాంకుల నుంచి కొంత మేరకు రుణాలు పొందేవారు. పంటలు పండించిన తర్వాత వచ్చిన ఆదాయంతో రుణాలు తీర్చేవారు. ఉమ్మడి రాష్ట్రంలో చాలా కాలం వరకు ఇది అమలులో ఉండేది. తెలంగాణ సర్కార్ ఏర్పడిన తర్వాత ఈ కార్డులను రద్దు చేసింది. భూ ఆదికృత సాగుదారుల చట్టం 2011ను అమలు చేయాలని కౌలు రైతులు డిమాండ్ చేస్తున్నారు. 2023లో అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కవులు రైతులకు రాసిన బహిరంగ లేఖను వారు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఆర్థిక సహాయం అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడే కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని రజక కాలనీ, ఎస్సీ కాలనీ, నమిల చౌరస్తాలో మార్నింగ్ వాక్ చేసి పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని చీపురు పట్టి ఊడ్చి, డ్రైనేజీలో చెత్త తీశారు. రాజపేటలో 40 ఇండ్లు మంజూరు కాగా 34 నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలలో లక్ష రూపాయలు ఇండ్ల లబ్ధిదారులకు రుణం తక్షణమే మంజూరు చేస్తున్నామని బిల్లు మంజూరు అయినప్పుడు 20,000 రూపాయలు కట్ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులను కలిసి పురోగతి ఎక్కడ వరకు వచ్చిందో తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మెటీరియల్ అమ్మాలని సూచించారు. సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు తక్కువ ధరలకు సప్లై చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని

మిగతా 3లో

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి




చండూరు, మేజర్‌న్యూస్ : మండలం బంగారు గడ్డ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో 6వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని గత ఆరు నెలలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో రేషన్ అవసరం ఉన్న వారికి హైదరాబాదు పంపించి ఆపరేషన్ చేస్తున్నానని ఇప్పటివరకు ఐదు విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 853 మందికి ఆపరేషన్ నిర్వహించామన్నారు. అయితే హైదరాబాదులో ఆపరేషన్లు చేయించే దానికంటే రాబోయే కాలంలో మునుగోడు లోనే కంటి ఆసుపత్రి

మిగతా 3లో

# ఆలయ లోపలి భాగం, ఆలయ పరిసరాలలో భద్రత కట్టుదిట్టం

## - భక్తులకు సులభతరంగా క్యూఆర్ కోడ్స్ స్కానర్స్ - ఈవో వెంకట్రావు






వివరాలు 3లో

## తెలుకుంట్ల చాణక్య ఆధ్వర్యంలో

# ఆర్యవైశ్య రణభేరి మహాసభకు బయలుదేరిన మండల ఆర్యవైశ్య నాయకులు




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించునున్న ఆర్యవైశ్య రణభేరి మహాసభకు గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెలుకుంట్ల చాణక్య ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెలుకుంట్ల చాణక్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలల్లో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని, వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో తమకు తగిన ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో వైశ్యులకు 25 శాతం సీట్లు కేటాయించాలని, విదేశీ విద్య సహాయనిధిని ఏర్పాటు చేసి, వైశ్య విద్యార్థులకు ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు సముద్రాల దైవా దీనం, ఆర్యవైశ్య సంఘం నాయకులు దాచేపల్లి వెంకటయ్య, గంగిశెట్టి హరికృష్ణ,వందనం లక్ష్మయ్య, మంచికంటి సతీష్,మంచికంటి కృష్ణమూర్తి, కోటేష్,దాస శంకర్, వందనపు సత్యనారాయణ, పోలా శ్రీనివాసులు, సోమ బిక్షపతి, దాచేపల్లి శ్రీధర్, రాఘవేంద్ర, ఓరుగంటి పద్మాకర్, జగన్ పోలా లక్ష్మీనారాయణ, లక్ష్మీ నరసింహ, తెలుకుంట్ల రవి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కార్మిక చట్టాలను నిలిపి వేయాలి

## సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఒక వైపు నిత్యావసరాల ధరలు పెంచుకుంటూ పోతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలు అమలు చేయకపోవడం వల్ల పేదలు పేదలుగానే ఉంటున్నారని దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం దామరచర్ల మండలంలోని కొండ్రాపోల్ గ్రామ మహిళ రైతు కూలీలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిత్యవసరాల దరలు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలని పొలంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో మతం పేరు చెప్పుకుని మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులను పెంచి పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోనే 80 శాతం పైన ఉన్న పేద బడుగు బలహీన వర్గాలను వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని సిపిఐ కార్యదర్శి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఏది ఏమైనా వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలని లేని పక్షంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను సమీకరించి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేసి పేదల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఐ పార్టీ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనావత్ బుజ్జి లలిత మంగ్లీ జూబ్లీ తమిళి రాణి సుధా సావిత్రి నాగమ్మ రాములమ్మ నాగమణి మమత తదితరులు ఉన్నారు.

# గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం

## - బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని 164 బూత్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు పోలే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహా సంపర్క్- అభియాన్ ఇంటి ఇంటి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత పదకొండు సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల నినాదం వికసిత గ్రామం అన్నారు. అన్నదాతకు అండగా బిజెపి అని, యువత భవిత కోసం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. బిజెపి దేశ ప్రజలకు మోడీ గ్యారెంటీ అనే నినాదంతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు కుమార్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షుడు కొత్త శంకర్, మండల పార్టీ కార్యదర్శి కారింగు అనిల్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగె స్వామి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, దళిత మోర్చా మండల నాయకులు బొజ్జ రాములు, సీనియర్ నాయకులు వనం రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో కొలువైన శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ వార్సికోత్సవ కార్యక్రమం గంటా శ్రావణ్ రెడ్డి, గంటా ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనమెత్తుకొని శ్రీ ముత్యాలమ్మ తల్లికి సమర్పించేందుకు వచ్చిన మహిళలతో భాస్కర్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, రవి, ఉపేందర్, నాగరాజు, నాగేష్, మాలావత్ రవీందర్ నాయక్ షేక్ ఫయాజుద్దీన్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేవు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా వూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం. మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు. మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జన సురక్ష అవగాహన

## - సిజిఎం రాధాకృష్ణ





చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రతి వ్యక్తి బ్యాంకులో ఖాతా, జీవిత బీమా కలిగి ఉండాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి అమర రామ్మోహన్ రావు అన్నారు. చిట్యాల మండలం పెద్ద కాపర్తిలో ఆదివారం జరిగిన జన సురక్ష అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, మహిళలు, వ్యాపారస్తులు తదితర అన్ని వర్గాలు బ్యాంక్‌లో ఖాతా కలిగి ఉన్నట్లయితే కలిగే ప్రయోజనాలను విపులంగా వివరించారు. తమ సంస్థ అమలు చేస్తున్న బీమా పథకాల గురించి వివరించారు.సురక్ష బీమా యోజన 18 నుంచి 70 ఏళ్ల వయసు కలిగిన వారికి ఏటా 456 రూపాయల ప్రీమియం చెల్లిస్తే ప్రమాద బీమా నాలుగు లక్షల రూపాయలు వర్తిస్తుందని, పీఎం అటల్ పెన్షన్ యోజనలో నెలకు 1000 నుంచి 5000 రూపాయల వరకు చెల్లిస్తే 60 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి కి 5000 రూపాయల వరకు పెన్షన్ జీవితాంతం ఇస్తుందని తెలియజేశారు. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ మొత్తం రాష్ట్రంలో 12738 గ్రామపంచాయతీలో జూలై 1 నుండి ఈ అవగాహన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాలు దాటిన ఖాతాలు మరల కేవైసీ పూర్తి చేసుకుని పునరుద్ధరించుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. ఎటువంటి చార్జీలు లేకుండా జీరో బ్యాలెన్స్ పీఎంజెడివై కాతాను తెరవడం ద్వారా రెండు లక్షల ప్రమాద బీమా తో ఉచిత డెబిట్ కార్డ్ ఇస్తున్నామని సంవత్సరానికి కేవలం 20 రూపాయల ప్రీమియంతో రెండు లక్షల జీవిత బీమా కల్పిస్తున్నా మని డిజిటల్ మోసాల నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలో సవివరంగా తెలియజేశారు. డిఆర్డిఏ అడిషనల్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జిలకు దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రుణాలను మంజూరు చేశామని, కేవలం తెలంగాణలో వెయ్యి కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు చాలావరకు ఖాతాలు యాక్టివ్‌లు లేకపోవడంతో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్వర్క్ జిఎం రవికుమార్ వర్మ, హైదరాబాద్ నెట్వర్క్ జిఎం సతీష్ కుమార్, నలగొండ డీజీఎం వినోద్ కుమార్, హైదరాబాద్ ఎల్‌హెచ్‌వో మిశ్రా, నల్గొండ రీజినల్ మేనేజర్ కే.శివకుమార్, ఏజీఎం జి.శ్రీహరి, ఏజీఎం పి.ప్రశాంత్, నల్గొండ చీఫ్ మేనేజర్ పాపని శ్రీమన్నారాయణ, చిట్యాల బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్, ఉరుమడ్ల బ్రాంచ్ మేనేజర్ జయరాం, ఎల్లారెడ్డిగూడెం బ్రాంచ్ మేనేజర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణం జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. అదేవిధంగా వారికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. దసరాలోపు గృహప్రవేశాలు చేస్తే పట్టుబట్టలు యాటపోతు ఇస్తానన్నారు. నెమిల చౌరస్తాలో ఓ టీ స్టాల్ వద్ద చాయి పెడుతూ ఉదయం 5 గంటలకు నేను చాయ్ పెట్టుకుని తాగి మార్నింగ్ వాక్ చేసే వాడినని ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, నాయకులు కేదారి గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్ల మహేష్, బల్ద శ్రీకాంత్, రేగు సిద్ధులు, ఐరేని నవీన్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం లక్ష్మీదేవిగూడెం వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న కూర పౌర్ణమి 16 మృతి చెందారు. నల్గొండ నుంచి గుర్రంపోడ్ కు స్కూటీ పై వస్తున్న కూర రాధ ఆమె కూతురు కూర పౌర్ణమిని ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో వెనక కూర్చున్న పౌర్ణమి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. పౌర్ణమి నల్గొండలో ఇంటర్మీడియట్ చదువుతోంది. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు.

# రణభేరి సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో ఆదివారం జరిగిన వైశ్య రాజకీయ రణ భేరి సభకు కోదాడ పట్టణం నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం అధ్యక్షులు కుక్కడపు బాబు, ఉపాధ్యక్షులు బండారు శ్రీను, గరినే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, గురునాథం, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, పురుషోత్తం, పైడిమర్రి నారాయణరావు, వెంకట నారాయణ, వంగవీటి శ్రీను, పత్తి నరేందర్, నూనె నాగన్న, పైడిమర్రి సతీష్, వంగవీటి లోకేష్, నాగరాజు, చీదెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ లోపలి భాగం, ఆలయ పరిసరాలలో భద్రత కట్టుదిట్టం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం కార్యనిర్వహణాధికారి ప్రసాదవితరణ నిర్వహణ పరిశీలించి, భక్తులకు ఇచ్చు ప్రసాదమును డొప్పలలో మాత్రమే ఇచ్చుటకు, ప్రతి భక్తునికి 30గ్రాములకు తగ్గకుండా ప్రసాదవితరణ గావించుటకు గాను ఆలయం, ప్రసాదవిక్రయం విభాగముల వీరిని ఆదేశించియున్నారు. ఆలయ భద్రతకు సంబంధించి ఆలయ లోపలి భాగం, ఆలయ పరిసరములలో భద్రతను కట్టుదిట్టం చేయుటకు,ఆలయం పై డ్రోన్స్ ఎగురకుండా నిషేదించుటకు గాను భద్రత సిబ్బందికి అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు తగు చర్యలు గైకొనుటకు ఆదేశించియున్నారు. శ్రీ స్వామి వారి దర్శనానంతరం భక్తులను పశ్చిమ రాజ గోపురం నుండి (ప్రసాదవితరణ మార్గంలోనే) మాత్రమే బయటికి అనుమతించుటకు, శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తులు ధర్మదర్శనం ద్వారా లేదా ఎవరైన ప్రత్యేక దర్శన టికెటు పొంది (స్వయం ప్రోటోకాల్ ద్వారా వచ్చు విఐపిలు మినహా) దర్శనానికి వెళ్ళవలసినదిగా తగు చర్యలు గైకొనుటకతగ, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఆధునిక పరికరములు ఉపయోగించుటకు భద్రతా సిబ్బందిని ఆదేశించినారు. అనంతరం ఎక్కడికి వెళ్లాలి ? ఎలా వెళ్లాలి ? సులభతర ప్రయాణం. దేవస్థానమునకు విచ్చేయు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా 15 ప్రదేశములకు వెళ్ళుటకు మ్యాప్స్ ఓపెన్ అయ్యే విధంగా క్యూఆర్ కోడ్స్ స్కానర్స్తో కూడిన బోర్డును ఆలయ ప్రాంగణంలో, కొండక్రింద వైకుంఠ ద్వారం గోపురం (హనుమాన్ సర్కిల్) వద్ద ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి బోర్డులను 15 స్థానములలో ఏర్పాటు చేసి భక్తులకు త్వరితగతిన అందుబాటులో తీసుకువచ్చుటకు గాను కార్యనిర్వహణాధికారి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు. ఇట్టి క్యూ ఆర్ కోడ్ బోర్డులు ఏర్పాటు చేయుట వలన భక్తులు ఆలయ సమాచారమును తెలుసుకొని సంబంధిత ప్రదేశములకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా చేరుకొను విధంగా కలిగినదని సంతృప్తి వ్యక్తం చేసియున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించి ఇక్కడే కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించాలని ఆలోచన ఉన్నదని, ఇక్కడ కంటి ఆసుపత్రి నిర్మిస్తే మునుగోడు నియోజకవర్గంతో పాటు నకిరేకల్ నల్గొండ వివిధ నియోజకవర్గాల నుండి కూడా పేద ప్రజలు వచ్చి ఉచితంగా ఆపరేషన్లు చేయించుకోవచ్చని తెలిపారు అనంతరం వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షిస్తున్న డాక్టర్లను ఎవరెవరికి ఎటువంటి సమస్యలు ఉన్నాయో క్లియర్‌గా అర్థమయ్యేలా చెప్పండి అని సూచించారు. ఆపరేషన్లకు ఎంపికైన వారి దగ్గరికి వెళ్లి మీకు నేనున్నాను అని భరోసా ఇచ్చారు. కాలేశ్వరం అవినీతిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డబ్బుల కోసం కాంట్రాక్టర్ల కోసం నిర్మించింది కాలేశ్వరం ప్రాజెక్టు అని, తుమ్మిడి హట్టి వద్దనీరులభ్యత ఉన్నా కూడా కాదని మేడిగడ్డ వద్ద నిర్మించారన్నారు. కాలేశ్వరంలో డిజైన్ లోపం అశ్రద్ధ నిర్లక్ష్యం అవినీతి చోటుచేసుకుందని కారకులు ఎంతటి పెద్దవారైనా సరే ఈ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన వారిపై కఠిన చర్యలకు పూనుకోవాలని, గొర్రెల స్కాము, లిక్కర్ మాఫియా, గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియా లకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా శిక్షించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. చండూరు మండల ప్రజలకు ఈరోజు నిర్వహించిన ఆరో విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 614 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 245 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వీరిలో 117 మందిని వెంటనే ఆపరేషన్ కొరకు హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన 128 మందిని మంగళవారం తమ కమిటీ సభ్యులే తమ కమిటీ సభ్యులే తీసుకోని వెళ్లి ఆపరేషన్ పూర్తయిన తర్వాత తమ తమ ఇండ దగ్గర తామే దింపి వెళ్తామని తెలిపారు.

# ఘనంగా కె.వి.ఆర్ పుట్టినరోజు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, బిఆర్ ఎస్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, బంధువులు పలువురు వెంకట్ రెడ్డి నివాసంకి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. సినిమా డైరెక్టర్ కంకణాల గోపీనాథ్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పూల యాదయ్య ముదిరాజ్, బాధపెల్లి నిరంజన్ గౌడ్, మాచర్ల శ్రీశైలం, చింతపల్లి మండల పత్రిక విలేకరులు పోల అశోక్, వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు. అదేవిధంగా చాకలి శేరిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి అభిమాని మోగుతాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మాతృ దేవో భవ మానసిక అనాథ ఆశ్రమంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మానసిక వికలాంగులను, వృద్ధులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది. నేటి సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రు లను వికట జీవులుగా మారుస్తున్న తరుణంలో ఎలాంటి సంబంధం లేని మానసిక వృద్ధులను యువతను చేరదీసి వారి ఆలన పాలన చూస్తున్న మాతృ దేవోభవ ఫౌండేషన్ యాజమాన్యాన్ని కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అభినందించారు. అక్కడ పరిస్థితి చూసి చలించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా సీనియర్ నాయ కులు పూల యాదయ్య ముదిరాజ్ వృదులకు చేయుత నివ్వడం కోసం కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 21,116లను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇలాంటి వారిని చేరదీసి సేవ చేయడం దైవ కార్యమని వారికి సేవ చేసే కార్యక్రమంలో మా జన్మదిన సందర్భంగా పాలు పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో కంకణాల అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య, బాదేపల్లి నీరంజన్, సిమర్ల శ్రీను యాదవ్, ధన్ రాజ్, నందు రెడ్డి, లికిత్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్‌లో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ కి 1994 సంవత్సరంలో కోర్టు మంజూరు చేయడానికి భవనం స్థల పరిశీలన చేసినారని,గత ప్రభుత్వం లో కోర్టు మంజూరు కోసం ప్రపోజల్ చేసినా పెండింగ్‌లో ఉన్నదని అడ్డగూడూర్, మోత్కూర్, ఆత్మకూర్ (ఎం) మండల ప్రజలు రామన్నపేట కోర్టుకి వెళ్లాలంటే సరైన రవాణా సౌకర్యం కూడ లేక నాన్న ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. గుండాల మండల ప్రజలు ఆలేరు కోర్టు పరిధిలో ఉన్నారని, మోత్కూర్, అడ్డగూడూర్, ఆత్మకూర్, గుండాల తో కలిపి కోర్టు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నాలుగు మండలాల జనాభా సుమారు లక్షా 30 వేల వరకు ఉంటుందని ప్రజల సౌలభ్యం కోసం కోర్టు మంజూరు చేయాలని కోరారు. ఇట్టి విషయం పై త్వరలో ప్రభుత్వ లా సెక్రటరీని కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే చొరవతో రామలింగేశ్వర స్వామి ఆలయానికి శాశ్వత రోడ్డు మార్గం

## కృతజ్ఞతలు తెలిపిన ఆలయ చైర్మన్ రాపోలు యాదగిరి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పురాతన పుణ్యక్షేత్రం శ్రీరాముని పాదం పెట్టిన పుణ్యభూమి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా శివన్నగూడలో నిర్మాణంలో ఉన్న శివన్నగూడ ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న నీలకంఠ రామస్వామి దేవాలయ రోడ్డును భక్తుల సౌకర్యార్థం శాశ్వత రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. నీలకంఠ రామస్వామి దేవాలయం వెళ్లేందుకు దారి పూర్తిగా ప్రాజెక్టులో మునిగిపోతుందని శాశ్వత రోడ్డు నిర్మాణానికి సహకరించాలని మునుగోడు ఎమ్మెల్యేను చైర్మన్ రాపోలు యాదగిరి కోరారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే శివన్నగూడెం ప్రాజెక్టును సందర్శించి చైర్మన్‌ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి వెళ్లేందుకు శాశ్వత రోడ్డు ,బ్రిడ్జి నిర్మాణం ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యాదగిరితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి యాదయ్య దేవాలయ ధర్మకర్తలు రంగారెడ్డి, నరసింహ, వెంకటయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# మా భూమి ఆక్రమణకు ప్రయత్నం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు యలగబోయిన శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మా కుటుంబ సభ్యులకు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు వారసత్వంగా వస్తున్న భూమిలోకి అదే గ్రామానికి చెందిన మేడేబోయిన నాగరాజు, రామయ్యలు మా గ్రామంలో భూతం ఎర్రగట్టు పేదవాడు కావడంతో ఇల్లు కట్టుకునేందుకు మా వ్యవసాయ భూమి సాగులో లేనిది ఇంటి నిర్మాణానికి స్థలం ఇచ్చి నిర్మాణానికి కూడా ఆర్థికంగా సహకరించి నిర్మాణ పనులు చేస్తుండగా ఎవరూలేని సమయంలో నాగరాజు, రామయ్యలు ఇల్లు నిర్మాణం చేస్తున్న చోటుకు వచ్చి సిమెంట్ స్తంబాలను విరగగొట్టారు. మా భూమిలో కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మా పేర పట్టా కలిగిన భూములను కబ్జా చేసేందుకు యత్నిస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి తమ భూములకు, తమకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యలగబోయిన శివ, చరణ్, కోడి నాగరాజు, భూతం ఎర్రగట్టు, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్‌కార్డుల పంపిణీతో పేదప్రజల కుటుంబాలలో సంతోషం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్‌కార్డుల పంపిణీతో పేదప్రజల కుటుంబాల్లో సంతోషం వ్యక్తమవుతోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దాసారం, ముకుందాపురం, సోమవరం, బూర్గులతండా గ్రామాలతో పాటు మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డులో గల రేషన్‌షాపు నందు లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్‌కార్డు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చినటువంటి రెండు సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ పేదప్రజల అభివృద్ధికై నూతన రేషన్‌కార్డులను ప్రజలకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. నూతన రేషన్‌కార్డులు పొందిన లబ్ధిదారులకు సెప్టెంబర్ 1 నుండి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, అలక సరిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, యామిని వీరయ్య, ఆకారం వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, జంగిలి వెంకటే శ్వర్లు, మాజీ కౌన్సిలర్ షేక్ భాషా, నాగయ్య, నక్క రమాదేవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నాగేశ్వరరావుకు తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు

## – రవీంద్రభారతిలో మాజీ స్పీకర్ ఎస్.మధుసూధనాచారి చేతుల మీదుగా పురస్కారం అందచేత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్ ప్రాంతంలో రెండున్నర దశాబ్ధాలుగా జర్నలిజంలో విశేష సేవలు అందించడమే కాకుండా సమాజహితం కోసం నిరంతరం పనిచేస్తున్న టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కోల నాగేశ్వరరావుకు తెలంగాణ తల్లీ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ సాంస్కృతిక, సావిత్రిబాయిపూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించగా అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కోల నాగేశ్వరరావుకు తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డును శాసనమండలి ప్రతిపక్షనేత, మాజీ స్పీకర్ మధుసూదనచారి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడంలో పత్రికపాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు సమాజహితం కోసం పనిచేస్తున్నారని అభినందించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి,విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి, బీసీ సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, బాలకృష్ణ, పరమేశ్వరీ, నామోజీ, నవిత, భాగమ్మ, నిర్మల పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా శ్రీ మాతృసేవా సమితి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ మాతృసేవా సమితి సభ్యులు నిత్యం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అదే గ్రామానికి చెందిన యువకుడు పొట్నగారి శివ ఇటీవల మరణించారు. వారి దశదిన కర్మకు శ్రీ మాతృ సేవా సమితి సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు తలారి మల్లేష్ మాట్లాడుతూ శివ అతి చిన్న వయస్సులో మరణించడం చాల బాధాకరం అన్నారు. శోకసంద్రంలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, టంగుటూరి గణేష్,శివ,కాశి విశ్వనాథ్‌చారి, జిల్కపల్లి అశోక్, నకీర్త శ్రీనివాస్, అరిగి లింగం, శ్రీరామ్, భాస్కర్, సురేందర్, వెంకటేష్, భాస్కర్, శ్రీరాములు, స్వామి, వెంకటేష్, ఎల్లేష్ గౌడ్, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవతకు తొలి బోనం సమర్పించిన మార్కెట్ కమిటీ చైర్మెన్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మున్సిపాలిటీలోని 11వ వార్డులో శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎల్సోజు చామంతి నరేష్ గ్రామ దేవత ముత్యాలమ్మ దేవతకు తొలి బోసం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

వలిగొండ, మేజర్‌న్యూస్ : స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బత్తిని సహదేవ్, నూతి రమేష్, ఊలిపే మల్లేశం, జక్క జంగారెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు ఆంజనేయులు, కొండూరు సాయి, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం స్నేహితులు దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలసి స్నేహితుల దినోత్సవ బ్యాండ్స్ కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్‌ఆర్ బ్రదర్స్.

**కోదాడ :** పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్స



వాన్ని ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలో మిత్ర మండలి సభ్యులు అంతా కలిసి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం ఆత్మీయంగా ఒకరి చేతికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో గొప్పమైనదని స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

## బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బీసీలను చైతన్యం చేయడమే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర అధ్యక్షులు కటికం నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆ సంఘం జెండాను నర్సింగ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నట్టువంటి 12,700 గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలను ప్రక్కన పెడితే ఉన్న 10వేల గ్రామాలలో బీసీల జెండాను ఎగుర వేసినప్పుడే బీసీలకు రాజ్యాధికారం వస్తుందన్నారు. దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు బీసీలను జెండాలను మోయించుకుంటూ, జిందాబాద్ కొట్టించుకుంటున్నారే తప్పా రాజకీయంగా ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలలో చైతన్యం తీసుకురావడం కోసమే గత ఏడాది మన ఆలోచన సాధన సమితి సంఘం ఏర్పాటు చేశామని,ఈ క్రమంలో రాష్ట్రంలో అన్ని గ్రామాలలో బీసీల జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి నియోజకవర్గ సంఘం నాయకులు లింగంపల్లి రఘువర్ధన్, శివార్ల శ్రీనివాస్, నిలిగొండ మత్స్యగిరి, మద్రి అనిల్ కుమార్, బుంగపట్ల ప్రభాకర్, కాంబోజు మహేందర్, చేతరాశి వెంకన్న, చోల్లేటి సోమేశ్వర్, అన్నెపు నర్సింహ్మా, పురుగుల యాదగిరి, కనుకు రాజు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ నవరాత్రి ఉత్సవాల

## రాంనగర్ నూతన కమిటీ అధ్యక్షులుగా మైసోల్ల రాజు



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలో ఆదివారం రాంనగర్ కాలనీలో త్వరలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ అధ్యక్షులుగా మైసోల్ల రాజు ఉపాధ్యక్షులుగా మైసొల్ల మత్స్యగిరి, ప్రశాంత్, నరేష్, కలకూరి మధు ప్రధాన కార్యదర్శులుగా కలుకూరి రాజు కోమిరెల్లి సురేష్ మైసోల్ల శ్రీకాంత్, గణేష్, కోశాధికారిగా మైసోల్ల శ్రీకాంత్, వేణు, ప్రచార కార్యదర్శిగా నాగేల్లి భాను, నానచర్ల గణేష్, బత్తిని సాయి చరణ్, సాంసృతిక కార్యదర్శిగా మైసోల్ల సాయి, వంశీ, కార్యవర్గ సభ్యులుగా కాంబోజు రాజు, సురేందర్ రెడ్డి, శివ, నరేష్, పాండు, నవీన్, గణేష్, చింటూ, మహేందర్, సన్నీ, రమేష్, అర్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను రామ్‌నగర్ కాలనీలో ప్రశాంతంగా నిర్వహిస్తామని అంతేకాకుండా మండల కేంద్రంలోని ప్రజలు రాంనగర్ గణేష్‌ని వద్ద నిర్వహించే పూజల్లో పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## కాళికాదేవి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



చండూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారి బోనాల మహెూత్సవం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కాళికాదేవి సహిత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంకి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం అమ్మవారికి బోనమెత్తిన మహిళలను ఆత్మీయ పలకరించి బోనాల కార్యక్రమం నిర్వహించడం అమ్మవారు శాంతించి పాడి పంటలు మంచిగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, సంకోజ్ బ్రహ్మం, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య రాజకీయ రణభేరి సభలో చింతపల్లి ఆర్యవైశ్యులు



చింతపల్లి, మేజర్ న్యూస్ : హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభలో చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. వందనపు ఆంజనేయులు, మంచికంటి ధనంజయ, ముచ్చర్ల గిరి, వి.కే.శీను, సంఘం నాయకులు ఉన్నారు.

## బోనమెత్తిన కోదాడ

### ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు







కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే బోనాల పండుగతో ఆదివారంకోదాడ పట్టణం మొత్తం బోనమెత్తింది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కోదాడ పట్టణ వాసులు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వచ్చి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా, ప్రభుత్వ ఆసుపత్రిలో కట్ట కొమ్ముగూడెం రోడ్డు లు ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయల చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి జంతుబలి ఇచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువుల నుండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సాయంత్రం ప్రభల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండి ఆకట్టుకుంది. ప్రబల ఊరేగింపు కార్యక్రమంలో ఎర్నేని దంపతులతో పాటు పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు తోపాటు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ పార సీతయ్య ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెయింటర్స్ యూనియన్ అధ్యక్షునిగా శ్రీనివాస్



మోత్కూర్, మేజర్ న్యూస్ : మోత్కూర్ మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బందెల శ్రీనివాస్‌ను ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ మండల కమిటీ ఎన్నికలలో ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా బూడిద మల్లేష్, పందుల యాదగిరి, గౌరవ సలహాదారునిగా పల్లెర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా చింత రవి, ప్రధాన కార్యదర్శిగా బండ చంద్రారెడ్డి, కార్యదర్శిగా కూరెళ్ళ వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేయింటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

# పే స్కేల్ వెంటనే అమలు చేయాలి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లల సమస్యలను పరిష్కరించి వెంటనే పేస్కెల్ అమలు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రాంరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రమేష్ 33 జిల్లాల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హాజరయ్యారు. 2006 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైనప్పటి నుండి రాత పరీక్ష ద్వారా ఎంపికై గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అమలు అయ్యే అన్ని పనులు పర్యవేక్షిస్తూ పనుల ఎంపిక నాణ్యత, రికార్డ్ చేయడం పథకంలో ముఖ్య భూమిక పోస్తున్నామన్నారు టెక్నికల్ అసిస్టెంట్స్ మా శాఖలో పని సెర్ప్ ఉద్యోగులకు పోయిన ప్రభుత్వంలో పేస్కెల్ అమలు చేశారన్నారు. కానీ గత ప్రభుత్వం తమకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపేస్టోలో పెట్టి ఉపాధి హామీ ఉద్యోగులకు పేస్కెల్ అమలు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. పే స్కెల్ ముఖ్యమంత్రి,చీఫ్ సెక్రెటరీ అనుమతి కోసం పెండింగ్ ఉందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కెల్‌ని వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందన్నారు.ఆలాగే యాదగిరిగుట్టలో ర్యాలీ నిర్వహించి వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. టెక్నికల్ అసిస్టెంట్లు తమ సమస్య పరిష్కారం కావాలని లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకుంటు హుండీలో వినతిపత్రం సమర్పించారు.తమ సమస్యలు పరిష్కరమై పేస్కెల్ అమలు అయ్యేలా చూడలంటూ లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకుంటు వైకుంఠ ద్వారం ముందు మోకాలి పై నిలబడి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మందాడి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, యాదాద్రి అధ్యక్షులు కే.రమేష్, నాగరాజు, కోశాధికారి వై.రామచంద్రయ్య చారి, చంద్ర శేఖర్, కృష్ణ, అశోక్, వెంకట్ తదితరులు హాజరైనారు.

# ఆర్థిక సహాయం



చిట్యాల, మేజర్‌న్యూస్ : సిపిఎం సభ్యులు, చిట్యాల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రుద్రవరం మహేష్ కుటుంబ సభ్యులకు శివనేనిగూడెం సిపిఎం గ్రామ శాఖ 10వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేయడం జరిగింది. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివనేనిగూడెంలోని మహేష్ కుటుంబ సభ్యులను కలిసి ఈ ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. పేద కుటుంబ పరిస్థితి ఆలోచించి సిపిఎం గ్రామ శాఖ నాయకులు పది వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేయడం పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చొప్పరి మల్లేశం, పాలమాకుల అర్జున్, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, లింగయ్య, చొప్పరి అంజయ్య, పోతులూరి, శ్రీనివాస రెడ్డి, నాగిళ్ళ స్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## డ్రగ్స్ అమ్మిన, సేవించిన చట్టరీత్యా నేరం

## సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. జనరల్ తనిఖీల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అమ్మిన, సేవించిన చట్టరీత్యా నేరం అని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100కి డయల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఇన్‌స్టాల్ చేసుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో పెన్‌పహాడ్ ఎస్ఐ కాస్తల గోపికృష్ణ పనితీరును మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ కస్తాల గోపికృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట క్షేత్ర పరిసరాలు భక్తజనంతో ఆదివారం కిక్కిరిశాయి. ఉదయం నుంచే ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆలయ అష్టభుజి మండప ప్రాకారంలో నిర్వహించిన శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం క్రతువులో భక్త దంపతులు పాల్గొని వారి మొక్కులు తీర్చుకుంటున్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో క్షేత్ర పరిసరాలన్నీ భక్తులతోకిటకిటలాడుతున్నాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు క్యూలైన్లలో వేచిఉన్నారు. దర్శనానికి సుమారు రెండు గంటల పాటు భక్తులు నిరీక్షించారు.కొండపై ఆలయ పరిసరాలు, బస్టాండ్, పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల కౌంటర్, తదితర ప్రాంతాల్లో భక్తులరద్దీ కనిపించింది.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో బహిరంగ చర్చకి సిద్ధం

## - కర్రె ప్రవీణ్

## కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి

## - రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లులు బీజేపీ వాళ్ళకి ఇస్తున్నాం బిఆర్ఎస్ వాళ్ళకి ఇస్తున్నాం అని డబ్బా కొడుతూ సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకుంటున్నారు ఇలాంటివి మీరు ఆపేస్తే మంచిది జనాలు నవ్వుకుంటున్నారు. మిమ్మల్ని చూసి ఈ నేపద్యంలో ఇందిరమ్మ ఇండ్ల 5 లక్షల రూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్టు చెప్పుకోవడం సిగ్గు చేటని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం బీజేపీ కేంద్ర ప్రభుత్వం పిఎంఏవై స్కీం క్రింద 2,50 000 రూ. ఇస్తుందని కానీ కాంగ్రెస్ పార్టీ మొత్తం 5 లక్షల రూ. ఇస్తుందని స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పుకుంటారని ఇది తెలియకుంటే ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్‌లను అడిగి తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ఫీల్డ్ ఆఫీసర్ లు పిఎంఏవై యాప్‌లో ఫోటోలు అప్లోడ్ చేస్తున్నారా లేదా దీనిపై బిజెపి పార్టీ తో బహిరంగ చర్చకు ఆలేరు ఎమ్మెల్యే సిద్ధమా అని కర్రె ప్రవీణ్ ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే ఎన్ఎఫ్‌బిఎస్ పథకంలో వచ్చే 20000 కూడా మావే అని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకోవడం సిగ్గు చేటు బీజేపీ కండువాలు వేసుకొని మీరు చెక్కులు పంచితే బాగుంటుంది అని ఎద్దేవా చేశారు సంబదింత అధికారులు కాగ్రెస్ కార్యకర్తలకు అ చెక్కులు ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మందోజు నరేష్, జిల్లా భాను చందర్, కార్యదర్శిలు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, సీనియర్ నాయకులు కర్రే లక్ష్మయ్య, బోడ బుచ్చి బాబు, వంశీ, సుధగాని శివ, బొమ్మ కుమార్, విజయ్, సంద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కొండలు గౌడ్ ఆధ్వర్యంలో గుర్రంపోడులో

# ఉచిత మెగా వైద్య శిబిరం

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్(రమేష్ బాబు) ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పి.లిఖిత, డాక్టర్ జి.బ్రిహితలు సుమారు 100 మంది మహిళలకు బీపీ, షుగర్, గర్భకోశ సంబంధ వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్ర ప్రజలు మాట్లాడుతూ హైదరాబాదు కామినేని హాస్పిటల్ వారి సహకారంతో స్త్రీలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడానికి కృషిచేసిన కాంగ్రెస్ మండల నాయకులు గాలి కొండలు(రమేష్ బాబు)కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జల యాదయ్య, షేక్ సయ్యద్ మియా, సైదులు(పుల్లయ్య)గౌడ్, పోలేపల్లి సైదులు, రావుల కళ్యాణ్ గౌడ్, పాత్రికేయులు వడ్డేగోని రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

